క్లుప్తంగా

చేపల పెంపకంతో అధిక లాభాలు



లింగంపేట: చేపల పెంపకంతో అధిక లాభాలు పొందవచ్చని శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. బుధవారం ఆయన లింగంపేట మండల సమాఖ్య కార్యాలయంలో చేపల పెంపకం లబ్ధిదారులతో మాట్లాడారు. పలు గ్రామాల్లో ఉన్న చేపల యూనిట్ల లబ్ధిదాలకు సంబంధించిన కుటుంబ జీవన విధానం, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ఆరా తీశారు. మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు మన్సూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే పీడీ యాక్ట్ అమలు



బాన్సువాడ: విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని టాస్క్‌ఫోర్స్ ఏడీఏ నూతన్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం బాన్సువాడలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాన్సువాడలో అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి ఏటా దుకాణాల లైసెన్స్‌లు రిన్యువల్ చేసుకోవాలని, స్టాక్ బోర్డుపై వివరాలు రాయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు అమర్, ప్రసాద్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట్ పెద్దచెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో రాజీవ్ పరిశీలించారు. కూలీల సంఖ్య పెంచాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు పుస్తకాల అందజేత



నిజాంసాగర్: మండలంలోని అచ్చంపేట గ్రామంలోని ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రిన్సిపాల్ చంద్రకళతో కలిసి సర్పంచ్ అనసూయ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



పిట్లం: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పడమటి నగేష్ నివాసపు ఇళ్లు విద్యుదాఘాతం వల్ల దగ్ధమై సర్వం కోల్పోయారు. విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులతో పాటు కొంత నగదును, వంట సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు బోడ్లరాజు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించే వరకు ఆందోళన



భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి వ్యర్థాల వల్ల పలువురు అనారోగ్యాలకు గురౌతున్నారని వెంటనే సమస్య పరిష్కరించాలని మండలంలోని కాచాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని వెల్లడించారు. వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలు బుధవారంకు 58వ రోజుకు చేరుకున్నాయి. నిరసన దీక్షలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు జోగు శివరాజు, వీడీసీ ప్రతినిధులు సాయిరెడ్డి, సంతోశ్‌రెడ్డి, చంద్రారెడ్డి, నాగరాజు, బండారి మైసయ్య, పాలమాకుల శంకర్‌గౌడ్, సిద్ధరామ్ రెడ్డి, షాన్‌రెడ్డి, ప్రనిత్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక



సదాశివనగర్ మోడల్ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

సాక్షి, నెట్‌వర్క్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో యోగా శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో యోగా గురువు నాగరాజుగౌడ్, పీపీ వీరన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, న్యాయవాదులు సతీష్, సాయి బాబా తదితరులున్నారు. ఎల్లారెడ్డిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.కిష్టయ్య, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం.రామస్వామి పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు యోగాసనాలు చేశారు.



ఎల్లారెడ్డిలో యోగా చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



తాడ్వాయి శబరిమాత ఆశ్రమంలో..



లింగాపూర్ ఎస్‌వీఆర్ ఉన్నత పాఠశాలలో..



దోమకొండలో..



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



భిక్కనూరు ఆయుర్వేదిక్ ఆస్పత్రిలో..



అచ్చంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో..



భిక్కనూరులో ప్రతిజ్ఞ చేస్తూ..



సోమారంపేట ప్రాథమిక పాఠశాలలో..



పిట్లంలో విద్యార్థులు..



కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో..

కాంగ్రెస్ హయాంలోనే సబ్‌స్టేషన్ల ఏర్పాటు

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ హయాంలో అప్పటి మంత్రి షబ్బీర్ అలీ నియోజకవర్గంలో అవసరమైన మేరకు సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను తీర్చారని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం అయన పాతరాజంపేట్‌లో షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుల శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, ఐరెని సందీప్ పాల్గొన్నారు.

దోమకొండ: ఉమ్మడి దోమకొండ మండలంలో షబ్బీర్ అలీ మంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు చేశారని దన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ దోమకొండ, బీబీపేట మండలాల అధ్యక్షులు అనంతరెడ్డి, సుతార రమేష్, నాయకులు రామస్వామిగౌడ్, సీతారం మధు, ముత్యంపేట శ్రీను, శ్రీకాంత్, రాములు, గోపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, రమేష్, తదితరులు ఉన్నారు.

భిక్కనూరు: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

నాయకులు బల్యాల సుదర్శన్, లింబాద్రి, దుంపల మోహన్‌రెడ్డి, నీల అంజయ్య, చంద్రయ్య, సిద్ధగౌడ్, దుర్గయ్య, ద్యాగల కిరణ్, కర్నాల శ్రీనివాస్, మద్దురి రవి, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్నవి దశాబ్ది ఉత్సవాలు కావని అవి దగా ఉత్సవాలని కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి వడ్డెపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని భూంపల్లి స్టేజి వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మాజీ మంత్రి షబ్బీర్ అలీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తిర్మన్‌పల్లి సర్పంచ్ బాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోతి లింగారెడ్డి, సంతోష్ పాటిల్, అశోక్ రెడ్డి, విఠల్‌రెడ్డి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపా కేసులు ఎత్తివేయాలి



కామారెడ్డి టౌన్: రాష్ట్రంలో నమోదు చేసిన ఉపా కేసులు అన్నీ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి బాల్‌రాజు మాట్లాడుతూ ప్రొ.హరగోపాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి ఆల్గోట్ రవీందర్ తో సహా 152 మందిపై నమోదు చేసిన ఉపా కేసును తక్షణమే ఎత్తి వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, నాయకులు పరమేష్, నారాయణ, సాయిలు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు సరిచంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి



భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని ఎబీవీపీ మండల కన్వీనర్ సమీర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించి ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులకు డ్రెస్సులు, పుస్తకాలు, స్టేషనరీ పేరిట అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు శివ, రాజు అజయ్, కిరన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

బిచ్కుంద: ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార కార్యకర్తలకు పిలునిచ్చారు. బుధవారం బిచ్కుందలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి నియోజకవర్గం ఇంచార్జి వెంకట్ రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ పాలనను ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. కేంద్రం పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, నాయకులు శ్రీధర్ పంతులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార

పొంచి ఉన్న ప్రమాదం



రోడ్డు పక్కన ప్రమాదకారంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో జనావాసాల మధ్య రోడ్డు పక్కన ఎలాంటి రక్షణ చర్యలు లేని ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో సమయంలో అందులో నుంచి పెద్ద శబ్దం వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కామారెడ్డి, సిరిసిల్ల రహదారికి కొద్ది దూరంలో పంట పొలంలో విద్యుత్ స్తంభం వంగిపోయి కిందపడే పరిస్థితుల్లో వున్నా ట్రాన్స్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఫరీద్‌పేట, బండ రామేశ్వరపల్లి గ్రామాల మధ్య ఓ స్తంభం కూడా అదేవిధంగా ఉంది.

మరోచోటుకు మార్చాలి



జనావాసాల మధ్య ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను మరో చోటుకు మార్చాలి. రహదారి పక్కనే ఉండటంతో అటువైపు వెళ్లే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. –అంజయ్య, చుక్కాపూర్ గ్రామం

భయంగా ఉంది



నిత్యం రద్దీగా ఉండే రోడ్డు పక్కన ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. లోడు ఎక్కువైనప్పుడు పెద్దగా శబ్దాలు వస్తాయి. –బాల్ కిషన్, చుక్కాపూర్ గ్రామం

మతాలకు అతీతంగా ఆలయాల అభివృద్ధి



ఇసన్నపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేందర్



రామాలయంలో..

రామారెడ్డి: అన్ని మతాలు, కులాలకు గౌరవిస్తూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఇసన్నపల్లి (రామారెడ్డి) శ్రీకాళభైరవుడు ఆలయంలో ఆధ్యాత్మిక ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై కాలభైరవుడి ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 17 ఆలయాలకు సంబంధించిన అర్చకులకు దూప దీప నైవేద్యం కింద నెలకు రూ. 10 వేల చొప్పున ఇవ్వనున్న ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ బెజుగం మాలతి, ఈవో ప్రభు, ఇసనపల్లి, రామారెడ్డి సర్పంచ్‌లు కందూరి బాలమణి, సంజీవ్, రైతుబంధు మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, బెజుగం సంతోష్‌గుప్తా, బీఆర్ఎస్ సదాశివనగర్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రజిత, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వరరావు, పడిగెలశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండలోని మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షమ్మీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయిం, మైనార్టీ నాయకులు మహమ్మద్ జావేద్, సాదిక్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: మండల కేంద్రం గోపాల్‌పేట కోదండ రామాలయంలో ఎంపీపీ రాజదాస్, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, సర్పంచ్ వంజరి సునీత, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్ ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు షాహిద్, ఈసీ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చి అభివృద్ధికి రూ. 10 లక్షలు

కామారెడ్డి టౌన్: కామారెడ్డిలోని చర్చిల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. స్థానిక సీఎస్ఐ చర్చి అభివృద్ధికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. సీఎంతో చర్చించి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఉర్దూ అకాడమి చైర్మన్ ముజిబోద్దిన్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇందుప్రియ, గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

జయశంకర్‌కు నివాళి



జిల్లా గ్రంథాలయంలో జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాజేశ్వర్

కామారెడ్డి అర్బన్/నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి రూరల్/బాన్సువాడ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సిద్ధాంతకర్తగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగం, సేవలు అమోఘం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్ అన్నారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో రఘు నివాళులర్పించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిబాబా, బాన్సువాడ శ్రీరాం నారాయణఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందూరి గంగాధర్ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.



నాగిరెడ్డిపేటలో..



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో..

దళితబంధు చెక్కుల పంపిణీ



నిజాంసాగర్: మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి గ్రామానికి చెందిన దళితబంధు లబ్ధిదారులు సైని, విఠల్, సావిత్రి, గుర్జల్ లింగవ్వ కు బుధవారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే చెక్కులు పంపిణీ చేశారు.

నవోదయ పాఠశాలకు ఎంపిక



బోర్రన్న గారి శ్రీశాంత్

భిక్కనూరు: మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో చదువుతున్న బొర్రన్నగారి శ్రీకాంత్ నవోదయ పాఠశాలకు ఎంపిక య్యాడు. ఆరవ తరగతిలో చేరేందుకు ఇటీవల ప్రవేశ పరీక్ష రాసిన విషయం తెలిసిందే.

సంక్షిప్తం

నేడు భిక్కనూరులో విద్యుత్‌కు అంతరాయం

భిక్కనూరు: మండల కేంద్రమైన భిక్కనూరులో గురువారం ఉదయం 5 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

బాన్సువాడ రూరల్: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత టీచర్లపై ఉందని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ ఎంపీపీ మహ్మద్ ఎజాస్, ఎఎంసీ మాజీ చైర్మన్ పాత బాలక్రిష్ణలతో కలిసి విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్కులు పంపిణీ చేశారు.

కమ్యూనిటీ హాల్‌కు నిధులు

కామారెడ్డి రూరల్: మండలంలోని నర్సన్నపల్లి గ్రామంలో ఒడ్డెర సంఘం భవనంలో సిమెంట్ రోడ్డు పనులకు బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి రమణారెడ్డి మంజూరు చేసిన నిధులతో బుధవారం పనులు ప్రారంభించారు.

ఉచితంగా మందుల పంపిణీ

భిక్కనూరు: కాచాపూర్ గ్రామంలో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు కన్నీటి వీడ్కోలు

భిక్కనూరు: భిక్కనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టెడి భగవంత్‌రెడ్డి అంత్యక్రియలు అంతంపల్లిలో నిర్వహించారు. మంగళవారం రాత్రి ఆయన ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఉర్దు అకాడమీ చైర్మన్ ముజీబొద్దిన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, ఎంపీపీ గాలిరెడ్డి, జెడ్పీటీసీ పద్మనాగభూషణంగౌడ్, ఎపీపీ నంద రమేశ్ పాల్గొన్నారు.

రైతుబంధు కోసం దరఖాస్తుల స్వీకరణ

బిచ్కుంద: రైతుబంధు పథకం కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏవో పోచయ్య తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయశాఖ సిబ్బంది పనితీరుపై అసహనం

నిజాంసాగర్: వానాకాలం పంటలు, నారుమళ్లు, సాగు నీటి అవసరాల ప్రణాళిక సిద్ధం చేయడంలో వ్యవసాయశాఖ అధికారులు, ఎఈవోల నిర్లక్ష్య ధోరణిపై స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఏడీఏకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలు, పంట నష్టానికి గురైన రైతుల నివేదికలు తప్పుల తడకలుగా ఉన్నాయని మండిపడ్డారు.

డీసీసీబీ డైరెక్టర్‌ను పరామర్శించిన ఎంపీ

పిట్లం: డీసీసీబీ డైరెక్టర్, తిమ్మనగర్ సహకార సంఘం చైర్మన్ సాయిరెడ్డి తల్లి సత్యవ్వ (85) మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ బీబీ పాటిల్ బుధవారం సాయిరెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆభరణాలు చోరీ

కామారెడ్డి క్రైం: శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన బాలవ్వ అనే వృద్ధురాలి ఒంటిపై ఉన్న ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఎస్‌హెచ్‌వో నరేష్ తెలిపారు.

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

నస్రుల్లాబాద్: బీర్కూర్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ రాజ్‌కుమార్ (48) అనారోగ్యంతో మృతి చెందారు. మద్నూర్‌కు చెందిన ఆయన ఇటీవల సెలవుల్లో వెళ్లాడు. మృతి చెందడంతో ఎస్సై బాల్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.